VEGA JEWELLERS
దివిలోనైనా... భువిలోనైనా.. వేగ తోడుంటే
వివాహం వైభోగం అవుతుంది.
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA
follow us vegajewellers

కలం కౌంటర్
KALAM COUNTER TELUGU DAILY
తెలుగు దినపత్రిక
సంపుటి : 9 సంచిక : 102
పేజీలు : 4 వెల రూ.4/-
Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor
బుధవారం 27 ఆగష్టు 2025

# రొటీన్ సమావేశాలు వద్దు.. ప్రజల కోసం పనిచేయండి
# బ్యాంకర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం


- బ్యాంకర్ల తీరుపై సీఎం చంద్రబాబు అసంతృప్తి
- సీజన్ చివర్లో రైతులకు రుణాలిస్తే ఏం ప్రయోజనమని ప్రశ్న
- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయాలని హితవు




**అమరావతి, కలంకౌంటర్** : కేవలం సమావేశాలు నిర్వహించడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని... బ్యాంకులు తమ నిర్ణయాలను ప్రజలు, రైతులు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. సచివాలయంలో ఆయన అధ్యక్షతన జరిగిన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ) సమావేశంలో మాట్లాడుతూ, బ్యాంకర్లు తమ పనితీరును మార్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటికే సగం కాలం గడిచిపోయిందని, ఈ సమయంలో రైతులకు అండగా నిలవాల్సిన బ్యాంకులు సీజన్ చివరిలో రుణాలు మంజూరు చేస్తే ప్రయోజనం ఉండదని చంద్రబాబు అన్నారు. "రైతులకు అవసరమైనప్పుడు రుణాలు, ఇతర ఇన్‌పుట్‌లు అందించాలి. కాలం దాటిపోయాక ఇచ్చే రుణాలతో వారికి ఉపయోగం శూన్యం" అని ఆయన చెప్పారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా బ్యాంకులు కూడా కొత్త ఆవిష్కరణల దిశగా ఆలోచించాలని, నూతన సంస్కరణలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశ ఆర్థిక వ్యవస్థ అమెరికా, చైనా వంటి దేశాలకు సవాలు విసిరేలా ఎదుగుతోందని, ఈ అభివృద్ధిలో బ్యాంకులు, ఆర్థిక సంస్థలు కీలక పాత్ర పోషించాలన్నారు. సంపద సృష్టితో పాటు పేద, ధనిక వర్గాల మధ్య అంతరాలను తగ్గించేందుకు కృషి చేయాలని సూచించారు. 2047 నాటికి భారత్‌ను బలమైన ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టాలన్న లక్ష్యంలో భాగంగా బ్యాంకులు సమష్టిగా పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయం, ఎంఎస్ఎంఈ, గ్రామీణ బ్యాంకింగ్ సేవలపై సమీక్ష నిర్వహించారు. ఖరీఫ్ సీజన్‌కు గానూ రూ. 1,80,540 కోట్ల రుణ లక్ష్యం కాగా, జూన్ నాటికి రూ. 94,666 కోట్లు మంజూరు చేసినట్లు బ్యాంకర్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కౌలు రైతులకు రూ. 985 కోట్లు, ఎంఎస్ఎంఈ రంగానికి రూ. 49,831 కోట్లు, స్వయం సహాయక సంఘాలకు రూ. 5,937 కోట్ల రుణాలు అందించినట్లు వివరించారు. వీటితో పాటు విద్యా రంగానికి రూ. 252 కోట్లు, గృహ నిర్మాణ రంగానికి రూ. 1,146 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.

# తెలుగు ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు: సీఎం చంద్రబాబు

- కుటుంబ ప్రగతికి విఘ్నాలు తొలగాలని చంద్రబాబు ఆకాంక్ష
- లక్ష్య సాధనలో ఎలాంటి ఆటంకాలు రాకూడదని వ్యాఖ్య
- భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తున్న ప్రజలకు శుభాలు కలగాలి
- గణనాథుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రార్థన




**అమరావతి,కలంకౌంటర్** : వినాయక చవితి (ఆగస్టు 27) పర్వదినాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ శుభ సందర్భంగా చంద్రబాబు తన సందేశాన్ని వెలువరిస్తూ, ప్రజలు నిర్దేశించుకున్న లక్ష్యాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా చేరుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ఆ గణనాథుడు అందరినీ అనుగ్రహించాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వాడవాడలా మండపాలను ఏర్పాటు చేసి, భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య గణేశుడిని పూజిస్తున్న భక్తులకు సకల శుభాలు కలగాలని ఆ వినాయకుడిని ప్రార్థిస్తున్నట్లు చంద్రబాబు వివరించారు. ఈ పండుగ ప్రతి ఇంటా సుఖసంతోషాలను నింపాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.









# డూండి గణేష్ సేవా సమితి ఉత్సవాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు కు ఆహ్వానం





**అమరావతి,కలంకౌంటర్ :** డూండీ గణేష్ సేవా సమితి ఆధ్వర్యంలో విజయవాడ సితార సెంటర్ లో నిర్వహిస్తున్న 72 అడుగుల కార్యసిద్ధి మహా గణపతి ఉత్సవాలకు టీడీపీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కమిటీ సభ్యులు ఆహ్వానించడం జరిగింది. కమిటీ సభ్యులు కొత్త ముక్తేశ్వర రావు, దర్శి సుబ్బారావు ,సామా చైతన్య, పేర్ల రవి, వక్కలగడ్డ పవన్ తదితరులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ని స్వయంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.

# పెదప్రోలు ప్రారంభమైన స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ కార్యక్రమం



**మోపిదేవి,కలంకౌంటర్ :** మోపిదేవి మండలం పెదప్రోలు గ్రామంలో స్మార్ట్ రేస్ కార్డు పంపిణీ కార్యక్రమం మంగళవారం ప్రారంభించారు. పిఎసిఎస్ చైర్పర్సన్ నాదెళ్ల శరత్ చంద్ర బుజ్జి , పంచాయతీ ఈవో రామ కోటేశ్వరావు, వీఆర్వో వోగిరాల నాగమల్లేశ్వరరావు , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. పెదప్రోలు షాప్ no 4'5'6'7 లకు సంబందించిన రైస్ కార్డ్స్ పంపిణీ జరుగుతుంది. మొత్తం పెదపోలు పంచాయతీ పరిధిలో 1600 స్మార్ట్ రేషన్ కార్డులు వచ్చినవి. పంపిణీ జరుగుతున్నాయని గ్రామ విఆర్ఓ నాగమల్లేశ్వరరావు తెలిపారు.

# అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలలో ఓవరాల్ గ్రాండ్ ఛాంపియన్ షిప్





**తిరువూరు,కలంకౌంటర్ :** హైదరాబాద్ మహానగరంలోని కోట్ల విజయ భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియం యూసుఫ్ గూడా లో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఓపెన్ టు స్పోర్ట్స్ ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు కరాటే రేవంత్ డిఫెన్స్ స్కూల్ అకాడమీ చెందిన విద్యార్థి విద్యార్థులు పాల్గొని చక్కటి ప్రతిభకనబరిచి బంగారు వెండి పథకాలతో పాటు ఓవరాల్ గ్రాండ్ ఛాంపియన్షిప్ సాధించడం జరిగింది అని ఇంచార్జ్ సీనియర్ కరాటే మాస్టర్ రేవంత్ తెలిపారు గెలుపొందిన విద్యార్థులలో కటాస్ విభాగంలో గీతసహస్ర భూమి ,దుహితా సాయి,నాన్సీ,ధన్య శ్రీ, జోష్నా, బంగారు పథకాలు, సాధించారు కుమ్మితే విభాగంలో జేసి ,శ్రీ శ్రాకృత్య ,కాశి విశ్వనాథ్ బంగారు పతకం రోహన్ పునీత్, నిఖిల్ సాయి వెండి పతకం సాధించారు ఈ సందర్భంగా హైదరాబాద్ ఆర్గనైజర్ విశ్వేశ్వర రెడ్డి విద్యార్థులను వారికి శిక్షణ ఇచ్చిన మాస్టర్ ఫౌండర్ సీనియర్ కోచ్ మరకాల రేవంత్ ,కోచ్ శ్రీకాంత్ , కృష్ణ జిల్లా, ఊషూ అసోసియేషన్ సెక్రటరీ సిపు బీడా వెంకట్ ని అభినందించారు.

# డైరెక్టర్ వీర శంకర్ చేతుల మీదుగా "శివం శైవం" పోస్టర్ విడుదల



**హైదరాబాద్,కలంకౌంటర్ :** అమ్మ క్రియేషన్స్ బ్యానర్లో సాయి శ్రీనివాస్ ఎం కే స్వీయ నిర్మాణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా " శివం శైవం". వినాయకచవితి సందర్భంగా సినిమా టైటిల్ రివిలింగ్ & కాన్సెప్ట్ పోస్టర్ ని ప్రముఖ డైరెక్టర్ వీరశంకర్ చేతుల మీదుగా విడుదల చేసారు. దినేష్ కుమార్ , అన్ను రాజశేఖర్, జయంత్ కుమార్ లు ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈ సినిమా కి క్రాంతి కుమార్ సినిమాటోగ్రఫీ, సంగీతం, సుతపల్లి రామ లక్ష్మీ లిరిక్స్ అందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వీర శంకర్ మాట్లాడుతూ మంచి కాన్సెప్ట్ తో ఈ సినిమా తెరకెక్కించారన్నారు.

# మానవత్వం చాటుకున్న తరుణ్ కు అభినందనలు

## -మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని 5వ డివిజన్లో







**మచిలీపట్నం,కలంకౌంటర్ :** జనసేన పార్టీ ఇంచార్జ్ త్రిపురారి తరుణ్ కుమార్ ప్రాథమిక పాఠశాల స్లాబ్ రిపేరు మరియు అంగన్వాడి కేంద్రానికి ఫ్యాన్లతోపాటు సచివాలయానికి గడ్డి కోత మిషన్ తన సొంత నిధులు 30,000 వేలు వెచ్చించి 5.వ డివిజన్ లో ప్రాథమిక పాఠశాల అంగనవాడి కేంద్రం సచివాలయానికి వసతులు కల్పించారు. మచిలీపట్నం జనసేన పార్టీ ఇన్చార్జి డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ చేతుల మీదుగా అంగన్వాడి కేంద్రానికి ఫ్యాన్లు సచివాలయానికి గడ్డి కోత మిషన్ ను అందజేశారు. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ త్రిపురారి తరుణ్ 30 వేల రూపాయలు వెచ్చించి డివిజన్లో ప్రాథమిక పాఠశాల స్లాబ్ రిపేర్ ను అంగన్వాడీ కేంద్రానికి ఫ్యాన్లు సచివాలయానికి గడ్డి కోత మిషన్ ను అందజేశారని తెలిపారు అనంతరం గడ్డి కోత మిషన్ పనితీరును పరిశీలించారు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజలకు మెరుగైన వసతులు కల్పిస్తున్నామని లిత్రిపురారి తరుణ్ తన సంపాదనలో కొంత భాగాన్ని సమాజానికి అందిస్తూ మానవత్వాన్ని చాటుకోవడం అభినందనీయమని బండి రామకృష్ణ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ డివిజన్ ఇంచార్జ్ రామగానిరత్నరావు జనసేన పార్టీ నాయకులు,గడ్డంరాజు మహమ్మద్ సమీర్, పినిశెట్టి వేణుగోపాల్,కొండమేస్త్రి, విన్నకోటశ్రీకాంత్,నరహరశెట్టి రామ్ జ్యోతి, మంత్రి పృద్వి, కొలపల్లి గణేష్, పలనియప్ప రెడ్డి కోటి తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుతో ప్రజా పంపిణీ వ్యవస్థ మరింత సులభతరం - ఎమ్మెల్యే ఇంటూరి

## -సబ్ కలెక్టర్ తో కలిసి రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే





**కందుకూరు, కలంకౌంటర్ :** స్మార్ట్ రేషన్ కార్డుతో ప్రజా పంపిణీ వ్యవస్థ మరింత సులభతరం అని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థ కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను మంగళవారం సబ్ కలెక్టర్ దమోర హిమ వంశీతో కలిసి ఏకలవ్య నగర్ లో ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కొన్ని ఇబ్బందుల వలన ఫింగర్ ప్రింట్స్ పడని వారికి స్మార్ట్ కార్డు ఎంతో ఉపయోగమని అన్నారు. పేదలు ఉండే ఏకలవ్య నగర్ లో మంచినీటి కోసం కొన్ని కుళాయిలను అదనంగా ఏర్పాటు చేశామని, వర్షం వస్తే గతంలో ఇబ్బంది పడేవారు అలాంటి ఇబ్బందులు లేకుండా డ్రైనేజీలు నిర్మించామని, నియోజకవర్గంలోని ఎవరికి ఏ సమస్య వచ్చినా ఆ సమస్య తన సమస్యగా భావించి పరిష్కరిస్తానని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకుడు నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. సూపర్ సిక్స్ లో హామీలన్నీ దాదాపు ప్రభుత్వం పూర్తి చేసిందని అన్నారు. పేద ప్రజల సంతోషమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. సబ్ కలెక్టర్ హిమవంశి మాట్లాడుతూ ప్రభుత్వపరంగా ఏ అవసరం వచ్చినా తనను కలిస్తే ఆ సమస్యకు పరిష్కారం చేస్తానని అన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్ లకు ఘన స్వాగతం పలికి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లావణ్య, కమిషనర్ కే అనూష, పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, బిజెపి నాయకులు ఘట్టమనేని హరిబాబు, ఎం ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉన్నం వీరాస్వామి, ఉప్పుటూరి శ్రీనివాసులు, ముచ్చు వేణు, పులి నాగరాజు, మాధవ, బెజవాడ ప్రసాద్, చిలకపాటి మధు, కూనం నరేంద్ర తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ



**తిరుపతి,కలంకౌంటర్ :** ఆర్యవైశ్య సంఘం తిరుపతి ఆధ్వర్యంలో మట్టి వినాయకుని పూజిద్దాం పర్యావరణాన్ని రక్షించుకుందాం నానుడితో గత 14 సంవత్సరాలుగా వినాయక చవితి ముందు రోజు స్థానికంగా ఉన్న వినాయక చవితి భక్తులకు మట్టి వినాయక విగ్రహాలని ఉచితంగా పంపిణీ ఆర్యవైశ్య సంఘం నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమ0కు రిటైర్డ్ డిస్ట్రిక్ట్ జడ్జ్,చైర్మన్ మెంటల్ హెల్త్ రివ్యూ బోర్డ్ ఎస్వీ మెడికల్ కాలేజ్ ఎ ఆర్ రాజీవ్ ముఖ్య అతిథిగా ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజీవ్ మాట్లాడుతూ భావితరాల కు ఇలాంటి కార్యక్రమాలు స్ఫూర్తి దాయకం అన్నారు. పర్యావరణాన్ని దెబ్బ తినే విధంగా ఎవరు ప్రవర్తించిన అందుకు కఠిన చట్టాలు ఉన్నాయని అవగాహనతో ప్రతి పౌరుడు పర్యావరణాన్ని రక్షించుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దిండుకుర్తి నరసింహులు కార్యదర్శి శ్రీధర్ కోశాధికారి హేమచంద్ర కుమార్ సభ్యులు సురేష్ సుకుమార్ ఆదర్శ లత సుష్మా శేఖర్ సందీప్ రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ముస్లిం మతసామరస్యానికి ప్రతీక

- అవనిగడ్డ డిఎస్పి టి విద్యశ్రీ
- చల్లపల్లిలో ముస్లిం పెద్దల ఆధ్వర్యంలో వినాయకుని ప్రతిమలు పంపిణీ



**చల్లపల్లి,కలంకౌంటర్ :** వినాయక పర్వదినం సందర్భంగా ముస్లిం మత పెద్దల చేతుల మీదుగా అన్నాయికును ప్రతిమలు పంపిణీ చేయడం మతసామరస్యానికి ప్రతీక అని అవనిగడ్డ పిఎస్పీ తాళ్లూరు విద్యాసరి అన్నారు. పోలీస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో స్థానిక లైన్స్ కాంప్లెక్స్ వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో అవనిగడ్డ డిఎస్పి టి విద్యశ్రీ చేతుల మీదగా విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. చల్లపల్లి సిఐ కే ఈశ్వరరావు పర్యవేక్షణలో, ఎస్ ఐ పి ఎస్ వి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ముస్లిం మత పెద్దలు చల్లపల్లి పెద్ద మసీదు కమిటీ అధ్యక్షుడు నసీం ఘోరీ, సెక్రటరీ అబ్దుల్ అహ్మద్ జానీ, అబ్దుల్ గఫర్, అబ్దుల్ అర్షద్, మహమ్మద్ కరీముల్లా, అబ్దుల్ రహీం, హమీద్, షేక్ సిలార్, ఆటోనగర్ యూనియన్ ప్రెసిడెంట్ అన్వర్ బాసు, గయాస్, రఫీ, సమీర్ తదితర ముస్లిం పెద్దలు పాల్గొని 400 విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ మాట్లాడుతూ ఒకరికొకరు సోదర భావాన్ని పెంపొందించుకొనేలా ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. ఈ సంప్రదాయాన్ని మునుముందు కూడా కొనసాగించాలని కోరారు.

# విజయవాడ దుర్గమ్మ దర్శనానికి వెలుతున్నారా?.. ఇకపై ఈ రూల్స్ పాటించాల్సిందే!

- విజయవాడ ఇంద్రకీలాద్రిపై భక్తులకు కొత్త నిబంధనలు
- సెప్టెంబర్ 27 నుంచి డ్రెస్ కోడ్ తప్పనిసరి
- సంప్రదాయ దుస్తులు ధరించిన వారికే అమ్మవారి దర్శనం
- ఆలయ ప్రాంగణంలోకి సెల్‌ఫోన్లపై పూర్తి నిషేధం
- భక్తులతో పాటు ఆలయ సిబ్బందికి కూడా వర్తించనున్న రూల్స్
- ఆలయ పవిత్రతను కాపాడేందుకే ఈ నిర్ణయం



**విజయవాడ, కలంకౌంటర్ :** విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ అమ్మవారి దర్శనానికి విచ్చేసే భక్తుల కోసం ఆలయ అధికారులు కీలక నిబంధనలు జారీ చేశారు. ఆలయ పవిత్రతను కాపాడే లక్ష్యంతో సెప్టెంబర్ 27వ తేదీ నుంచి భక్తులకు తప్పనిసరిగా డ్రెస్ కోడ్ అమలు చేయనున్నట్లు, అలాగే ఆలయంలోకి సెల్‌ఫోన్లను పూర్తిగా నిషేధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈఓ) వీకే శీనా నాయక్ అధికారికంగా వెల్లడించారు. ఇటీవల కొందరు భక్తులు అసభ్యకరమైన దుస్తులతో ఆలయానికి వస్తున్నారని, మరికొందరు ఆలయ ప్రాంగణంలో వీడియోలు చిత్రీకరించి వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారని ఆలయ అధికారుల దృష్టికి వచ్చింది. ఇలాంటి చర్యలు ఆలయ సంప్రదాయాలకు భంగం కలిగిస్తున్నాయని భావించిన యాజమాన్యం, కఠిన నిబంధనలు అమలు చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా సంప్రదాయ వస్త్రధారణలో లేని భక్తులను అమ్మవారి దర్శనానికి అనుమతించబోమని స్పష్టం చేసింది. ఈ కొత్త నిబంధనలు భక్తులతో పాటు ఆలయ సిబ్బందికి కూడా వర్తిస్తాయి. విధుల్లో ఉండే ఉద్యోగులు సైతం సంప్రదాయ దుస్తులు ధరించడంతో పాటు తప్పనిసరిగా తమ గుర్తింపు కార్డులను (ఐడీ కార్డులు) ధరించాలని ఆదేశించారు. ఇకపై ప్రోటోకాల్ దర్శనానికి వచ్చే ప్రముఖులు కూడా తమ సెల్‌ఫోన్లను ఆలయ కార్యాలయంలో డిపాజిట్ చేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. స్కానింగ్ పాయింట్లు, టికెట్ కౌంటర్ల వద్ద తనిఖీలను మరింత కఠినతరం చేయనున్నట్లు పేర్కొన్నారు. అమ్మవారి సేవలు, దర్శనాలు, వసతి సౌకర్యాలకు సంబంధించిన సమాచారం కోసం భక్తులు https://kanakadurgamma.org/en-in/home అనే అధికారిక వెబ్‌సైట్‌ను సంప్రదించాలని ఆలయ అధికారులు సూచించారు.





# కొమ్మారెడ్డి స్కూల్ లో ఘనంగా వినాయక చవితి వేడుకలు

-బంటుమిల్లి (కృష్ణా జిల్లా),కలంకౌంటర్:

# ఘనంగా మదర్ తెరిసా 115వ జయంతి వేడుకలు






**మచిలీపట్నం,కలంకౌంటర్ :** విశ్వ జనని భారతరత్న, నోబుల్ అవార్డు గ్రహీత మదర్ తెరిసా 115 జయంతి వేడుకలు మరియు నవచైతన్య మదర్ తెరిసా సేవా సమితి 19వ వార్షికోత్సవం మంగళవారం మచిలీపట్నం చిలకలపూడి మరియు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిలకలపూడి సెంటర్ లోని మదర్ తెరిసా విగ్రహానికి పూలదండలు వేసి మిఠాయిలు పంచిపెట్టారు. మూడు నిరుపేద కుటుంబాలకు కుష్ఠు రోగులు కి ఆర్థిక సహాయాన్ని, నిత్యవసర వస్తువులను అందజేశారు.జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో 500 మంది రోగులకు పళ్ళు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సమితి గౌరవ అధ్యక్షులు న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ భారతదేశంలో పుట్టకపోయినా 45 సంవత్సరాలు భారతదేశంలో విస్తృతసేవలు అందించి 1979లో నోబుల్ అవార్డును 1980లో భారతరత్న అవార్డును పొంది సేవకు మరో రూపంగా ఆదర్శమూర్తిగా వెలిగిన విశ్వజనని మదర్ తెరిసా అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని ఆమె ఇచ్చిన పిలుపు ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు. మదర్ తెరిసా పేరుతో 123 దేశాలలో 610 సేవా సంస్థలు ఏర్పడి సేవా కార్యక్రమాలు కొనసాగటం అభినందనీయమన్నారు. సమితి అధ్యక్షులు పైడిపాముల గురు ప్రసాద్ మాట్లాడుతూ మదర్ తెరిసా స్ఫూర్తితో 19 సంవత్సరాల క్రితం మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన సేవా సమితి నిరంతరం కార్యక్రమాలు కొనసాగిస్తూ మచిలీపట్నంలో ఆమె విగ్రహాన్ని ఏర్పాటు చేసే అవకాశం రావడం తమ అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. మదర్ తెరిసా సేవాస్ఫూర్తితో నేటి యువతరం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమితి కార్యదర్శి కుమ్మరి జలా చంద్రుడు మాట్లాడుతూ సేవా ప్రపంచంలో అగ్రస్థానం పొందిన మదర్ తెరిసా సేవలు చిరస్థాయిగా ఉంటాయని ముఖ్యంగా కుష్టు రోగులకు అనాథ పిల్లలకు ఆమె చేసిన సేవలు మరిచిపోలేని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి డిప్యూటీ సూపర్ ఇండియన్ డాక్టర్ శ్రీనివాస్ మరియు డాక్టర్ భరత్ సింగ్ నాయక్, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరరావు, సమితి కార్మిక సభ్యులు లంకే నాంచారయ్య, గుంపేన రమేష్, బత్రాజు రాంబాబు పాల్గొన్నారు.

# లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకం

## -మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్







**మచిలీపట్నం,కలంకౌంటర్ :** స్థానిక లేడీ యాంప్తిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో 110 మంది విద్యార్థులకు మంగళవారం కళాశాల ప్రాంగణంలో లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో సుమారుగా 50 వేల రూపాయలు ఖరీదు చేసే యూనిఫారంలు సంస్థ కన్వీనర్ సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలోమాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ మాట్లాడుతూ లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో కళాశాల కు దాదాపు 25 సంవత్సరాల నుంచి సేవలు అందిస్తున్నారని అన్నారు. లంకిశెట్టి ఫ్రెండ్ సర్కిల్ ద్వారా లేడీ యాంప్తుల్ కళాశాల లో తల్లిదండ్రులు లేని విద్యార్థులను ఎంపిక చేసుకుని ప్రతి సంవత్సరం ఉచితంగా యూనిఫాం అందించటం అభినందనీయమని అన్నారు. లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ అగ్నిప్రమాద బాధితులకు వెంటనే సహాయం అందించడం ఆదర్శప్రాయం అని మోటమర్రి బాబా అన్నారు. ప్రభుత్వ పరంగా లేడి యాంప్తుల్ కళాశాలలో అదనపు గదుల నిర్మాణానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ వ్యవస్థపకులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ నేటి విద్యార్థులు చదువు పై దృష్టి సారించాలని అన్నారు. సెల్ ఫోన్ దూరంగాఉండాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో లేడీ యాంప్తుల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ స్థానాన్ని పొందటం అభినందనీయమని అన్నారు. లేడీ అంకుల్ కళాశాలలో చదువుకున్న ఎందరో విద్యార్థులు దేశ విదేశాలలో ఉన్నతమైన ఉద్యోగాలు చేస్తున్నారని బాలాజీ అన్నారు. ఈ కార్యక్రమానికి మ-ఖ్యఅతిథిగా విచ్చేసిన రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ దోరడ్ల హేమ ప్రకాష్ మాట్లాడుతూ మచిలీపట్నంలో దివి ఫౌండేషన్ వారు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని మున్సిపల్ పార్కులో దాదాపు 30 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు అదేవిధంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి, 51 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కోటి రూపాయలు ఖరీదు చేసే అర్వో ప్లాంట్లు, అభివృద్ధి కార్యక్రమాలు ఇతర సామగ్రి అందిస్తున్నారని ఆయన తెలిపారు. కళాశాలలో అదనపు తరగతుల గదుల నిర్మాణం కోసం దివి లేబరేటిస్ అధినేత దివి మురలీకృష్ణ తో సాయం అందించడానికి రూపకల్పన చేస్తున్నట్లుగా హేమ ప్రకాష్ తెలియజేశారు. ఎం.సి.పి.ఎల్ బ్రాడ్ బాండ్ మేనేజింగ్ డైరెక్టర్ కొల్లు జ్ఞాన సాయి మాట్లాడుతూ తన తండ్రి కొల్లు శ్రీనివాసరావు 25 సంవత్సరాల నుంచి కళాశాలకు ఎన్నో రకాల సహాయ సహకారాలు అందిస్తున్నారని ఇకముందు కూడా తమ వంతు సహాయ కార్యక్రమాలు అందిస్తామని తెలిపారు. ప్రిన్సిపల్ పి లక్ష్మీ మాట్లాడుతూ జిల్లాలో 770 మందితో ఏకైక మహిళా కళాశాల ఉండటమే కాకుండా ,ఇక్కడ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ,జిల్లా స్థాయిలో ఎన్నో అవార్డులు పొందుతున్నారని దాతల సహకారంతో కళాశాలకు కొన్నివసతులు సౌకర్యం లు సమకూరుస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారి లంకిశెట్టి హరిబాబు, టిడిపి పార్టీ పట్టణ అధ్యక్షులు లోగిశెట్టి వెంకటస్వామి, చలువాది కోటేశ్వరరావు ,అధ్యాపకులు విజయశ్రీ ,సుందర లక్ష్మి, మమత ,షాహిదా సుల్తానా ,జ్యోతి ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ బాధితుడికి వైద్య ఖర్చులకు నగదు అందజేత



**బాపట్ల(బాపట్ల జిల్లా),కలంకౌంటర్ :** ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం కోసం ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఎల్లప్పుడు ముందుంటుందని ఆర్గనైజేషన్ కార్యదర్శి బత్తుల సురేష్ అన్నారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతూ వైద్యం చేయించుకోవడానికి కూడా సరైన ఆర్థిక స్తోమత లేని బాపట్ల మండలం మరుప్రోలు వారి పాలెం కు చెందిన కిడ్నీ బాధితుడు విజయ్ కు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రూ 5000 ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి బత్తుల సురేష్ మాట్లాడుతూ కిడ్నీ వ్యాధితో బాధపడుతూ కుటుంబ పోషణకు కూడా భారంగా మారిన మహేష్ కు దాతలు ముందుకు వచ్చి మెరుగైన వైద్యం చేయించుకోవడం కోసం ఆర్థిక సహాయం అందించాలన్నారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్న బాధితుడికి ప్రభుత్వం కార్పొరేట్ వైద్యశాలలో మెరుగైన వైద్యం అందించడంతో పాటు అతని కుటుంబ పోషణకు కావాల్సిన సదుపాయాలను ప్రభుత్వం కల్పించాలన్నారు. తమ వంతుగా తమ సభ్యుల సహాయ సహకారాలతో కొంత ఆర్థిక సహాయం అందించామని ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి బాధితులని ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి, కోశాధికారి జోగి సువర్ణరాజు, మద్దిబోయిన గోపి, బండ్రెడ్డి అంకమ్మరావు, షేక్ సుభాని, రెయిన్ బో చంద్రశేఖర్, బొగ్గవరపు శివ, రాజా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అభయ వీరాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి రాయపాటి అరుణ



**ఒంగోలు, కలంకౌంటర్ :** ప్రకాశం జిల్లా సంతనూతలపాడు నియోజకవర్గంలో పీ.గుడిపాడు సమీపంలో శ్రీ అభయ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం ప్రత్యేక పూజ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ రాష్ట్ర మహిళ నాయకురాలు రాయపాటి అరుణ పాల్గొని గోసంరక్షణ శాలను పరిశీలించారు. అనంతరం శ్రీ అభయా వీరాంజనేయ స్వామి వారి దేవస్థానము నందు మొక్కులు నాటారు.అనంతరం రాయపాటి అరుణ మాట్లాడుతూ శ్రీ అభయా వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం నిర్మాణానికి దాతలు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని తెలియజేశారు. మాజీ మంత్రి, జనసేన పార్టీ నాయకులు బాలినేని శ్రీనివాస్ రెడ్డితో అలాగే సంతనూతలపాడు ఎమ్మెల్యే బి. ఎన్ విజయ్ కుమార్ తో చర్చించి ఆలయ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని ఆమె తెలియజేశారు.దాతలు పంపించవలసినటువంటి SBI అకౌంట్ నెంబర్ :-37978709410 %IFSC NO:- SBIN0020488 Phone Pay NO:-9848815712 దేవాలయ అభివృద్ధికి సహకరించవలసిందిగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ అభయా వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం ధర్మకర్త తిరుమలిశెట్టి అంజిబాబు, వెంకట్, శివ పార్వతి,తదితరులు పాల్గొన్నారు.అనంతరం రాయపాటి అరుణ శ్రీ అభయా వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం ధర్మకర్త తిరుమలిశెట్టి అంజిబాబుకు రూ 50016/- రూపాయలు అందజేశారు.

# కలంకౌంటర్ దినపత్రిక వినాయక చవితి వ్రత కల్పం బుక్స్ ఆవిష్కరణ

## ఎం ఎల్ ఏ ఆవిష్కరణ




**కలంకౌంటర్ :** తిరువూరు లో కలం కౌంటర్ దినపత్రిక వినాయక చవితి వ్రత కల్పం బుక్స్ తిరువూరు లో ఎం ఎల్ ఏ కొలికపూడి శ్రీనివాసరావు ఆవిష్కరించారు.

## ఎం ఎల్ ఎ ఆవిష్కరణ



**కందుకూరు,కలంకౌంటర్ :** కలంకౌంటర్ దినపత్రిక వినాయక వ్రతకల్పం పుస్తకాన్ని ఆవిష్కరించిన కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు . కలంకౌంటర్ దినపత్రిక యాజమాన్యాన్ని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అభినందించారు. ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు

## కడపలో విఘ్నేశ్వర స్వామి ఆలయంలో



**కడప,కలంకౌంటర్ :** కడప అమ్మవారిశాల విఘ్నేశ్వర స్వామి ఆలయం నందు పూజా కార్యక్రమ0 అనంతరం కలం కౌంటర్ దినపత్రిక వినాయక చవితి వ్రత కల్పం లి పుస్తకం ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమం లో పడుచూరి వెంకటేశ్వర్లు ,దరిశా శ్రీనివాసులు, ఆకుల రాజశేఖర్, దేవతి శంకరయ్య, లేపూరి మహేష్, పూజారి సురేష్ స్వామి, రాఘవ స్వామి, మెడాజనార్దన్, మాడి శెట్టి నారాయణ,గుడుగుంట్ల లక్ష్మయ్య, మెంటా ప్రసాద్, మురళి, నిచ్చేనమెట్ల సుదర్శన్, రఘుశ్రవణ్,గాధం శెట్టినరసింహులు, మేడా సుమన్ సుంకు నరసింహ తదితరరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ కు..



కలంకౌంటర్ దినపత్రిక వినాయక వ్రతకల్పం పుస్తకాన్ని కందుకూరు తాసిల్దార్ లావణ్య , మున్సిపల్ కమిషనర్ కే అనూష కు అందజేసిన ప్రకాశం జిల్లా ఇంచార్జి చక్కా కేశవరావు.వీరు కలంకౌంటర్ దినపత్రిక యాజమాన్యాన్ని అభినందించారు. ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సబ్ కలెక్టర్ కు



కలంకౌంటర్ దినపత్రిక వినాయక చవితి వ్రతకల్పం పుస్తకాన్ని కందుకూరు సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ కి అందజేసిన ప్రకాశం జిల్లా ఇంచార్జి చక్కా కేశవరావు.రెవెన్యూ డివిజన్ ప్రజలందరికీ సబ్ కలెక్టర్ హిమ వంశి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.



**కలంకౌంటర్ దినపత్రిక వినాయక చవితి వ్రతకల్పం పుస్తకాన్ని చెరుకుపల్లి తహశీల్దార్ సి హెచ్ పద్మావతి కి అందచేసిన బాపట్ల జిల్లా ఇంచార్జ్ విజయ కుమార్ . కలంకౌంటర్ దినపత్రిక యాజమాన్యానికి , ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన తహసీల్దార్.**

**-(బాపట్ల)చెరుకుపల్లి, కలంకౌంటర్ :**

## వినాయక చవితి వ్రత కల్పం బుక్స్ పంపిణీ



**(బాపట్ల)చెరుకుపల్లి,కలంకౌంటర్ :** కలంకౌంటర్ దినపత్రిక వినాయక చవితి వ్రతకల్పం పుస్తకాన్ని చెరుకుపల్లి సబ్ రిజిస్ట్రార్ కే. రాజేంద్రం కు అందచేసిన బాపట్ల జిల్లా ఇంచార్జ్ విజయ కుమార్ కలంకౌంటర్ దినపత్రిక యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపిన సబ్ రిజిస్టర్ .

## వినాయక చవితి వ్రత కల్పం బుక్స్ ఆవిష్కరించిన తహసీల్దార్




**తల్లాడ (ఖమ్మం జిల్లా),కలంకౌంటర్ :** ఖమ్మం జిల్లా తల్లాడ లో తహసీల్దార్ సురేష్ కలం కౌంటర్ దినపత్రిక ప్రచురించిన వినాయక చవితి వ్రత కల్పం బుక్స్ ఆవిష్కరించిన తహసీల్దార్ వంకాయల సురేష్.ఈ కార్యక్రమం లో మండల రిపోర్టర్ వేములపల్లి నరసింహారావు, వేమిశెట్టి దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఎలాంటి విఘ్నాలు కలుగకుండా... కోరిన వరాలు ప్రసాదించే
ఆ విఘ్నేశ్వరుడు ప్రతి ఒక్కరికీ... సిరిసంపదలు, ఆయురారోగ్యాలు
సిద్ధింప చేయాలని కోరుకుంటూ...

# వినాయక చవితి శుభాకాంక్షలు



**మోటమర్రి బాబా ప్రసాద్**
మాజీ మున్సిపల్ చైర్మన్,
మచిలీపట్నం

**వేముల శ్రీనివాస్**
ప్రధాన కార్యదర్శి :
కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం



**కొత్తగుండు రమేష్**
రెడ్ క్రాస్ ఏపీ స్టేట్ బ్రాంచ్ మేనేజింగ్ కమిటీ మెంబర్
సెక్రటరీ & కరస్పాండెంట్ : కృష్ణవేణి ఐ.టి.ఐ
రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు : ఏపీ ఆర్యవైశ్య మహాసభ
మచిలీపట్నం

**మానేపల్లి ఎన్.వి.**
**సత్యనారాయణ మూర్తి (సత్యం)**
వైస్ ప్రెసిడెంట్ :
శ్రీ లక్ష్మీ నృసింహ సోమయాజి వైశ్య సమాజం
మచిలీపట్నం



**దీపు మాటూరి**
లోకేష్ యువసేన అధ్యక్షులు,
మచిలీపట్నం

**SYAM**
**GOLD COVERING WORKS**
Prop : *Umamaheswara Rao*
3/276-1, Inugudurpet, MACHILIPATNAM

**కోటూస్ జ్యూయలరీ**
**కోటూ జగన్మోహనరావు సన్స్**
మచిలీపట్నం

**జె.ఎం. జ్యూయలర్స్ A/c**
ప్రొ : ఎం. మల్లిఖార్జున రావు
రాధిక థియేటర్ ఎదురుగా,
విజయవాడ రోడ్, మచిలీపట్నం

**JJ జంగాల జ్యూయలర్స్**
మెయిన్ రోడ్, మచిలీపట్నం

**వంశీ జ్యూయలర్స్**
ప్రొ : అన్నం రామకృష్ణ బాబురావు
మచిలీపట్నం

**ఉడత్తు కిషోర్** B.Com.,B.L.,
ప్రధాన కార్యదర్శి :
శ్రీ లక్ష్మీ నృసింహ సోమయాజి వైశ్య సమాజం

**ఉడత్తు దత్త**
జ్యూయలర్స్
మచిలీపట్నం

**దుర్గా & కో**
షాపు నంబర్ 29, కోనేరు సెంటర్,
మచిలీపట్నం

**శ్రీ వెంకటేశ్వర జనరల్ స్టోర్స్**
(శెట్టి గారి షాపు)
గొడుగుపేట, మచిలీపట్నం
మా వద్ద నాణ్యమైన పచారి సరుకులు లభించును

**జయవరపు ప్రసాద్**
ప్రెసిడెంట్ : వాసవి క్లబ్
మచిలీపట్నం

**అస్మిత బులియన్ & జ్యూయలరీ**
ప్రొ : కుంచపర్తి సునీల్‌కుమార్
మసీదు ఎదురుగా, మెయిన్ రోడ్,
తిరువూరు -521235

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com

## ఉచిత మట్టి వినాయకుల ప్రతిమలు పంపిణీ





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** స్థానిక 45 వ డివిజన్ లో బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయకుల ప్రతిమలు పంపిణీ చేశారు.

## పేదవాడి గుండె చప్పుడు సహాయ ఫౌండేషన్ - కృష్ణాజిల్లా డి.సి.ఎం.ఎస్. చైర్మన్ బండి రామకృష్ణ








**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మదర్ తెరిసా స్ఫూర్తితో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు గర్భిణీ స్త్రీలకు వృద్ధులకు 15 రూపాయలకే భోజనం కార్యక్రమాన్ని సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంగళవారం బుట్టాయిపేట పల్లపోతు సర్వేశ్వరరావు అన్నదాన సత్రంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కృష్ణాజిల్లా డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె నాని, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, సహాయ ఫౌండేషన్ లీగల్ చైర్మన్ లంకిశెట్టి బాలాజీ సహాయ ఫౌండేషన్ చైర్మన్ , కాళీ బేకరీ కోటి మహిళా విభాగం నాయకురాళ్ళు కోన వెంకటేశ్వరమ్మ, బడుగు ఉమా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా కొన్ని వేల మంది పేదలకు 15 రూపాయలకే భోజనం పెట్టి వారి ఆకలి తీర్చడం ఆదర్శప్రాయమని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ సంపాదించిన దాంట్లో కొంత శాతం సమాజానికి ముఖ్యంగా పేద వాళ్ళకి అందించాలని అన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ మాట్లాడుతూ మచిలీపట్నంలో అన్ని స్వచ్ఛంద సంస్థల కంటే సహాయ ఫౌండేషన్ విభిన్న సేవా కార్యక్రమాలతో ముందుంటుందని అన్నారు. రక్తదాన శిబిరాలు రోగులకి మందులు అందించడం పేదలకు సహాయం అందించడం ద్వారా మచిలీపట్నం పెడన నియోజకవర్గ లలో సహాయ ఫౌండేషన్ ప్రజలకు మరింత చేరువైందని అన్నారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె నాని మాట్లాడుతూ మచిలీపట్నంలో లక్ష మొక్కలు ఉచితంగా పంపిణీ చేసి నగరాన్ని గ్రీన్ సిటీగా మార్చడానికి సహాయ ఫౌండేషన్ నాంది ప్రస్తావన చేసిందని అన్నారు. సహాయ ఫౌండేషన్ లీగల్ అడ్వైజర్ లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా కృష్ణా జిల్లా కలెక్టర్ చే ఉత్తమ సేవా సంస్థగా గుర్తింపు పొందిన సహాయ ఫౌండేషన్ రాబోయే రోజులలో రాష్ట్రస్థాయిలో గవర్నర్ చేత ప్రశంస అందుకోబోతున్నదని అన్నారు. సహాయ ఫౌండేషన్ ద్వారా మహిళలకు ఉచితంగా టైలరింగ్ పేద విద్యార్థులకు కంప్యూటర్ ట్రైనింగ్ పిల్లలకు వేసవిలో వివిధ కోర్సులలో ఉచిత శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. అనంతరం మదర్ తెరిసా 115వ జయంతి కార్యక్రమాన్ని పూలమాలతో ఘనంగా నిర్వహించి కేకు కట్ చేసి పేదలకు ఉచితంగా భోజనాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సహాయ ఫౌండేషన్ కార్యవర్గ సభ్యుడు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అవోపా ఆధ్వర్యంలో వినాయక విగ్రహాల పంపిణీ



**మచిలీపట్నం, కలంకౌంటర్ :** వినాయక చవితి పర్వదినం సందర్భంగా స్థానిక బుట్టాయిపేట పొట్టి శ్రీరాములు సెంటర్ ఐదు రోడ్ల సెంటర్లో ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి వెంకట బాబా ప్రసాద్ మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే దైవం వినాయకుడని, ఆయనను పూజించి ప్రజలందరూ సకల శుభాలను పొందాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు పర్యావరణ మట్టి వినాయకుని పూజించాలన్నారు. ఈ కార్యక్రమంలో అవోపా అధ్యక్ష కార్యదర్శులు దేసు సత్య వెంకటరమణమూర్తి, గోళ్ళ ప్రసాద్, కార్పొరేటర్ దింటకుర్తి సుధాకర్, పులవర్తి శ్రీనివాస్, సభ్యులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక ప్రతిమల ఉచిత పంపిణీ



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** నగరంలోని శ్రీ పద్మావతి మహిళా హిందూ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సింగరాజు భారతి ఆధ్వర్యంలో మంగళవారం మట్టి వినాయక ప్రతిమలను కళాశాల ప్రాంగణంలో ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎకో ఫ్రెండ్లీ గణేశా నినాదంతో ప్రతి ఏటా వినాయక చవితి సందర్భంగా ప్రజలకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజంలో పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించడమే తమ ఉద్దేశమని ఆమె తెలిపారు. కళాశాల సెక్రటరీ డీజీ శాస్త్రి, ప్రెసిడెంట్ కొనకళ్ళ నారాయణరావుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం చేపట్టామని ఆమె తెలిపారు























